TGTEL/26/A6780

# స్పందన

తెలుగు దినపత్రిక

సంపుటి :01 | సంచిక :31 | పేజీలు 8 | వెల : 5

మంగళవారం 20 అక్టోబర్ 2026

విలేకరులు కావలెను

జర్నలిస్టులే యాజమాన్యంగా నడపబడుతూ ప్రజా గొంతుకై అనతికాలంలోనే ప్రభంజనం సృష్టిస్తున్న స్పందన దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.ఆసక్తి ఉన్న వార

ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించండి

9440657806,9440697806



2లో

హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్పతున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..

## నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు విధింపు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసిన సర్కార్
- తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, కార్యాచరణ
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక డ్రైవ్




# కరవు, ఎల్ నినో ఎఫెక్ట్..

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ



రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది.



2లో

## కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత..

# ప్రభుత్వానికి హెచ్చరిక

- నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్
- లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక
- మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

# రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్న భాజపా



ఓట్లు తొలగించేందుకు 'సర్' వినియోగం
రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర స్మారక సభలో మంత్రి ఉత్తమ్

ఏఐఎన్‌యూ వైద్య సంస్థ ఎండీ డా.సి.మల్లికార్జునకు రాజీవ్‌గాంధీ సద్భావన పురస్కారాన్ని అందజేస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో నేతలు గీతారెడ్డి, వి.హనుమంతరావు, సచిన్ సావంత్, రుద్రరాజు, ఫిరోజ్‌ఖాన్, ఉత్తమ్, అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు

హైదరాబాద్-చార్మినార్, న్యూస్‌టుడే: అధికారాన్ని నిలబెట్టుకునేందుకు భాజపా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల నేతృత్వంలో దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియతో ఓట్ల తొలగింపు జోరుగా కొనసాగుతోందని ఆరోపించారు. సోమవారం చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావన స్మారక కమిటీ ఆధ్వర్యంలో సద్భావన యాత్ర స్మారక సభ జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ వైద్యసంస్థ ఎండీ, డాక్టర్ సి.మల్లికార్జునకు రాజీవ్‌గాంధీ సద్భావన పురస్కారం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో అలజడి సృష్టించే శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు 36 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ అగ్రనేత రాజీవ్ గాంధీ సద్భావనయాత్ర నిర్వహించారని గుర్తుచేశారు. ఆయన అడుగుజాడల్లోనే రాహుల్‌గాంధీ దేశ సమైక్యత కోసం భారత్ జోడో యాత్రను నిర్వహించారని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ దేశం కోసం చివరి రక్తపుబొట్టును చిందించారని.. రాజీవ్‌గాంధీ జాతి సమైక్యత కోసం బాంబులకు బలయ్యారన్నారు. ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ మాట్లాడుతూ దేశం కోసం పాటుపడుతున్నామంటూ గొప్పలు చెప్పుకొంటున్న భాజపా నాయకులు అరుణాచల్‌ప్రదేశ్‌లో మన భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంటుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావు, గిడుగు రుద్రరాజు, అనిల్‌కుమార్ యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, డా.గీతారెడ్డి, శ్యాంమోహన్, ఫిరోజ్‌ఖాన్, సయ్యద్ ఖాలీద్ సైఫుల్లా, మోత రోహిత్, చిగురింత పారిజాత, సద్భావనా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీ మోసం

రూ. 29 లక్షలు కాజేసిన ముఠాలో ఇద్దరి అరెస్ట్



2లో

- డిజిటల్ అరెస్ట్ పేరుతో రిటైర్డ్ ఉద్యోగికి మోసం
- సీబీఐ, ఈడీ అధికారులమంటూ బెదిరింపులు
- విడతలవారీగా రూ. 29 లక్షలు కాజేసిన కేటుగాళ్లు
- మోసానికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు
- పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు



2లో

## హైదరాబాద్‌లో ఫేక్ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం.. 100 వాహనాలు సీజ్




2లో

# ఎస్ఐల బదిలీ

## పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు..

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీ పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పాలనాపరమైన మార్పులు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సీపీ సజ్జనార్ ఆదేశం ఒకేచోట ఎక్కువకాలం పనిచేస్తున్న వారిని బదిలీ చేసినట్లు వెల్లడి

# తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..

సిద్ధమైంది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

పగటి వేళల్లో అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు.

పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.



ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

**నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం**

స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ (60 వీ+ఐ), కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు.

నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.

## పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు.. భారీగా ఎస్ఐల బదిలీ




హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది. బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీ మోసం రూ. 29 లక్షలు కాజేసిన ముఠాలో ఇద్దరి అరెస్ట్

హైదరాబాద్: 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరిగిన భారీ సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. 63 ఏళ్ల ఓ విశ్రాంత ఉద్యోగి నుంచి రూ. 29 లక్షలకు పైగా కాజేసిన కేసులో ఇద్దరు నిందితులను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నగరానికే చెందిన మహమ్మద్ అష్ఫాక్ హుస్సేన్, అహ్మద్ నజీబ్ ఉద్దీన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకోగా, బెంగళూరుకు చెందిన సచిన్ అనే మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ ఏడాది మార్చి 3న బాధితుడికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు, తాము ఢిల్లీ పోలీసులు, సీబీఐ, ఈడీ అధికారులమని నమ్మబలికారు. రూ. 68 మిలియన్ల మనీ లాండరింగ్ కేసులో ఆయనకు ప్రమేయం ఉందని, ఆధార్ వివరాలుడ, వేలిముద్రలు దుర్వినియోగం అయ్యాయని బెదిరించారు. అరెస్ట్ చేస్తామంటూ నకిలీ పత్రాలను పంపి, ఇది జాతీయ భద్రతకు



సంబంధించిన వ్యవహారమని, ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. దీంతో భయాందోళనకు గురైన బాధితుడు, ఆయన కుమార్తె విడతల వారీగా మొత్తం రూ. 29,17,668లను నిందితుల ఖాతాలకు బదిలీ చేశారు. నిందితులు తమ మ్యూల్ బ్యాంకు ఖాతాలను ఈ మోసానికి ఉపయోగించారని, బాధితుడి నుంచి వచ్చిన సొమ్మును విత్‌డ్రా చేసి, ఎవరికీ అనుమానం రాకుండా క్యాష్ డిపాజిట్ మెషీన్ల ద్వారా వివిధ ఖాతాల్లో జమ చేశారని అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఠ సిట్) ఎం. శ్రీనివాసులు తెలిపారు. అనంతరం ఆ మొత్తాన్ని యూఎస్‌డీటీ (క్రిప్టో కరెన్సీ) రూపంలోకి మార్చి, నిందితులు తమ కమీషన్ తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాట్సాప్ ద్వారా సచిన్‌తో చేతులు కలిపి ఈ నేరానికి పాల్పడినట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐటీ చట్టం, భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.






## హైదరాబాద్‌లో ఫేక్ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం.. 100 వాహనాలు సీజ్

హైదరాబాద్ నగరంలో నకిలీ, ట్యాంపర్ చేసిన నంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వాహనాల గుర్తింపును దాచిపెట్టడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కట్టడి చేసేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 8 నెలల్లో 100 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు 100 క్రిమినల్ కేసులు కూడా నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నకిలీ నంబర్ ప్లేట్ల వినియోగంపై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ స్పెషల్ డ్రైవ్‌ను ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 88 ద్విచక్ర వాహనాలు, 12 నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, డి. జోయల్ డేవిస్ మాట్లాడుతూ.. నకిలీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లను ఉపయోగించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. "ఇది ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నివారణ, ప్రజా భద్రతకు పెను సవాలుగా మారుతోంది. ఇటువంటి చర్యల వల్ల వాహనాల అసలు గుర్తింపును దాచిపెట్టడం, నేరాల దర్యాప్తుకు ఆటంకం కలిగించడం, చట్టపరమైన జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడం వంటివి సులభమవుతాయి" అని ఆయన వివరించారు. మోటారు వాహనాల చట్టం-1988, కేంద్ర మోటారు వాహన నిబంధనలు-1989 ప్రకారం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగానే వాహనదారులు నంబర్ ప్లేట్లను అమర్చుకోవాలని ఆయన తేల్చిచెప్పారు. హై-సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్ఎస్ఆర్పీ) నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అసలు రిజిస్ట్రేషన్ నంబర్‌ను దాచిపెట్టేలా నకిలీ నంబర్లు, అంకెలను మార్చడం, అనుమతి లేని ఫాంట్లు, రకరకాల స్టిక్కర్లు వాడటం వంటివి చట్టవిరుద్ధమని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లను కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. వాహనదారులు చట్టప్రకారం నంబర్ ప్లేట్లను ఉపయోగించాలని, ఎవరైనా అనుమానాస్పద నంబర్ ప్లేట్లతో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ సృష్టించిన కరవు: నిరంజన్ రెడ్డి



**రైతుల కష్టాలకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్న నిరంజన్ రెడ్డి**

**శ్రీశైలంలో 70 టీఎంసీల నీరున్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడపడం లేదని ఆరోపణ**

**నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్**

తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని పెద్దగూడెం తండాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించిన ఆయన, ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరవని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో నిరంజన్ రెడ్డి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎల్ నినో పేరు చెప్పి ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టాలను వెంటనే అంచనా వేసి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, పాలమూరు, కల్వకుర్తి పంపులను ప్రభుత్వం నడపడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరాపై ప్రభుత్వానికి కనీస అవగాహన లేకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో సుమారు 2.5 కోట్ల మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. నష్టపరిహారం అందేవరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## రేవంత్ సర్కార్‌పై రూ.50 వేల కోట్ల స్కాం ఆరోపణలు.. సీబీఐ విచారణకు క్రిశాంక్ డిమాండ్

**రేవంత్ రెడ్డి సోదరుడి ప్రమేయంతోనే భూముల సెటిల్‌మెంట్లు అని క్రిశాంక్ ఆరోపణ**

**సెక్షన్ 22ఏ భూముల వ్యవహారంలో భారీగా అక్రమాలు జరిగాయని వెల్లడి**

**బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్న**



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ అండతో రూ.50,000 కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయని, ముఖ్యంగా సెక్షన్ 22ఏ కింద ఉన్న నిషేధిత భూముల వ్యవహారంలో భారీగా అవినీతి చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలాంటి పాత్ర లేకపోతే, వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో మీడియాతో క్రిశాంక్ మాట్లాడుతూ... ఈ భూ సెటిల్‌మెంట్ల వెనుక సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను బెదిరించడమే కాకుండా, భూదందాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. చేవెళ్ల పరిధిలోని చందన్‌వల్లి గ్రామంలో సర్వే నంబర్ 363లోని అసైన్డ్ భూమిని వ్యవసాయ భూమిగా మార్చి, ఆర్9 కన్‌స్ట్రక్షన్స్ పేరుపై రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ కంపెనీలో కృష్ణారెడ్డి భాగస్వామిగా ఉన్నారని ఆరోపించారు. ఇలాంటి భూ కబ్జాల కోసమే సెక్షన్ 22ఏను వాడుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గానికి నిధులు కావాలంటే కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా క్రిశాంక్ గుర్తుచేశారు. ఇదే సమయంలో ఒక ఆసుపత్రి అమ్మకం, మ్యాక్స్‌బిన్ ఫార్మా, మైండ్‌వాల్ట్ కార్పొరేట్ స్కూళ్లతో సీఎం కుటుంబ సభ్యులకు ఉన్న సంబంధాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఆరోపణలపై బీజేపీ మౌనంగా ఉండటాన్ని కూడా ప్రశ్నించారు. ఈ కుంభకోణాలపై తమ వద్ద ఉన్న అన్ని పత్రాలు, డైరెక్టర్ల వివరాలు, వాటాల సమాచారాన్ని సీబీఐకి సమర్పించడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని, దమ్ముంటే విచారణకు ఆదేశించాలని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు.



## కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ

రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తుంది. నైరుతి రుతుపవనాల సమయంలో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో అనేక మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కరవు నివారణ చర్యలపై దృష్టి సారించి, ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.

స్పందన తెలుగు దినపత్రిక

# దసరా సందర్భంగా డప్పు కళాకారులకు నూతన వస్త్రాల పంపిణీ

**వట్పల్లి, అక్టోబర్ 19 (స్పందన ):**



సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో విజయదశమి, దసరా పండుగను పురస్కరించుకొని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తమ్మన్నగారి సంగన్న పటేల్ డప్పు బృందం సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా డప్పు కళాకారులకు బట్టలు అందించడం ఆయన ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల్లో డప్పు కళాకారుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. గ్రామంలో జరిగే పండుగలు, శుభకార్యాలు, ఇతర వేడుకల్లో డప్పు వాయిస్తూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపే కళాకారులను గౌరవించాలనే ఉద్దేశంతో మాజీ ఎంపీటీసీ సంగన్న పటేల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

పండుగ వేళ నూతన వస్త్రాలను అందించడం ద్వారా డప్పు కళాకారులతో తనకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. సంప్రదాయ కళలను కాపాడుతూ, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ కళాకారులకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు.

# దసరా వేళ గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి కానుకలు

## హుగ్గెలి గ్రామంలో సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ.. సేవలను గుర్తించి ప్రోత్సహించిన సర్పంచ్

**జహీరాబాద్, అక్టోబర్ 19 (స్పందన)**



జహీరాబాద్ మండలం హుగ్గెలి గ్రామంలో సోమవారం నాడు గ్రామ సర్పంచ్ సేవలను గుర్తించి పండుగ వేళ గ్రామ పంచాయతీ సిబ్బందిలో ఆనందాన్ని నింపుతూ, వారి సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని హుగ్గెలి గ్రామ సర్పంచ్ పట్టోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను కానుకగా అందజేశారు. గ్రామ అభివృద్ధిలో నిరంతరం శ్రమించే సిబ్బంది సేవలను గుర్తిస్తూ సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామంలో ఆత్మీయ వాతావరణాన్ని నింపింది. పండుగ సంతోషాలను సిబ్బందితో పంచుకుంటూ, వారి కృషికి తగిన గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పంచాయతీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమైనది. ఈ సందర్భంగా సర్పంచ్ పట్టోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారి కృషి ఎంతో ముఖ్యమని తెలిపారు. సిబ్బంది నిబద్ధతతో పనిచేసినప్పుడే గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలమని పేర్కొన్నారు. పండుగ వేళ సిబ్బందిని గౌరవించడం, వారిలో సంతోషాన్ని నింపడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహిపాల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది సేవలను గుర్తించి ప్రోత్సహించిన సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డిని పలువురు అభినందించారు.



# ప్రియాంశ్ ఆర్య డబుల్ సెంచరీ మిస్

రంజీ ట్రోఫీలో ఢిల్లీ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ విధ్వంసకర బ్యాటర్)కు గుండెకోత మిగిలింది. గుజరాత్‌తో ఇవాళ ప్రారంభమైన మ్యాచ్‌లో అతడు ఒక్క పరుగు తేడాతో డబుల్ సెంచరీ మిస్ అయ్యాడు. ఈ విషయం అతడితో పాటు అతడి అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. సోషల్‌మీడియాలో ప్రియాంశ్‌పై సానుభూతి వెల్లుబుకుతోంది. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.. డబుల్ సెంచరీకి అర్హుడంటూ కామెంట్ల వర్షం కురుస్తోంది. గత ఐపీఎల్ సీజన్‌లోనూ ప్రియాంశ్ ఓ మ్యాచ్‌లో అర్హమైన సెంచరీని చేజార్చుకున్నాడు. న్యూ ఛండీఘఢ్‌తో లక్నోతో జరిగిన మ్యాచ్‌లో అతడు 37 బంతుల్లో 93 పరుగుల వద్ద ఔటయ్యాడు. మొత్తంగా రంజీ ట్రోఫీ 2026-27 రెండో రౌండ్ మ్యాచ్‌ల తొలి రోజు ప్రియాంశ్ డబుల్ సెంచరీ మిస్ అంశం హైలైట్ అయ్యింది. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. ప్రియాంశ్ తృటిలో డబుల్ సెంచరీ మిస్ (220 బంతుల్లో 199; 24 ఫోర్లు, 6 సిక్సర్లు) చేసుకోగా.. కెప్టెన్ ఆయుశ్ బదోని (115) అజేయ శతకంతో క్రీజ్‌లో ఉన్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఢిల్లీ స్కోర్ 381-4గా ఉంది. బదోనికి జతగా సుమిత్ మాథుర్ (0) క్రీజ్‌లో ఉన్నాడు. గుజరాత్ బౌలర్లలో హర్షల్ పటేల్ 2, మనన్ హింగ్రాజియా ఓ వికెట్ పడగొట్టగా.. ఆయుశ్ దొసేజా (29) రనౌటయ్యాడు.



# జింబాబ్వేపై టీమిండియా విన్

## స్మృతి మంధాన మెరుపు ఫినిషింగ్

**జింబాబ్వేతో రెండో టీ20లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. తొలుత బౌలింగ్‌లో ప్రత్యర్థిని కట్టడి చేసిన టీమిండియా.. ఆ తర్వాత బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టించింది. ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన ఆకాశమే హద్దుగా చెలరేగడంతో స్వల్ప లక్ష్యాన్ని భారత్ కేవలం 8.5 ఓవర్లలోనే ఛేదించింది.**

**షఫాలీ వర్మ 25 బంతుల్లో 55 పరుగులతో విరుచుకుపడగా.. కెప్టెన్ స్మృతి మంధాన 23 బంతుల్లో 40 పరుగులతో మెరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే మహిళల జట్టు భారత బౌలర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో సుమారు 100 పరుగులకే పరిమితమైంది.**

ఆ జట్టు బ్యాటర్లలో చిపో ముగేరి-తిరిపానో 32 బంతుల్లో 34 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. జోసెఫిన్ న్కోమో 29 బంతుల్లో 24 పరుగులతో పోరాడింది. అయితే మిగతా బ్యాటర్లు భారీ స్కోరు చేయడంలో విఫలమయ్యారు. భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ జింబాబ్వేను ఒత్తిడిలోకి నెట్టారు. దీప్తి శర్మ బెలవ్డ్ బిజాను ఔట్ చేయగా.. నందిని శర్మ కూడా వికెట్ సాధించింది. యువ క్రికెటర్ నికి ప్రసాద్ తన అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి బంతికే వికెట్ తీసి ఆకట్టుకుంది. చిపో ముగేరి-తిరిపానోను రిచా ఘోష్ క్యాచ్ పట్టడంతో నికి ప్రసాద్‌కు తొలి వికెట్ దక్కింది. అనంతరం నికి ప్రసాద్ మరో వికెట్ సాధించడంతో జింబాబ్వే ఇన్నింగ్స్ మరింత ఒత్తిడిలో పడింది. భారత ఫీల్డర్లు కూడా కీలక పాత్ర పోషించారు. రనౌట్‌తో పాటు క్యాచ్‌ల ద్వారా జింబాబ్వే బ్యాటర్లను పెవిలియన్‌కు పంపారు. దీంతో జింబాబ్వే భారత్ ముందు కేవలం 103 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే ఉంచగలిగింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు షఫాలీ వర్మ, స్మృతి మంధాన అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి ఓవర్ నుంచే షఫాలీ బౌండరీలతో విరుచుకుపడింది. ఆరంభంలోనే ఫోర్, సిక్స్‌తో జింబాబ్వే బౌలర్లపై ఒత్తిడి పెంచింది. మరోవైపు మంధాన ఆచితూచి ఆడుతూ వీలు

పెరిగింది. నాలుగో ఓవర్‌లో మంధాన వరుసగా నాలుగు ఫోర్లు బాదడంతో భారత స్కోరు ఒక్కసారిగా ఊపందుకుంది. ఐదో ఓవర్‌లో షఫాలీ వర్మ వరుస బౌండరీలతో విరుచుకుపడింది. ఆ ఓవర్‌లో నాలుగు ఫోర్లు సహా 21 పరుగులు రావడంతో జింబాబ్వే బౌలర్లు ఒత్తిడికి గురయ్యారు. పవర్‌ప్లే ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 76 పరుగులు చేసింది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి ఆరు ఓవర్లలో భారత్ సాధించిన అత్యధిక స్కోర్లలో ఈ ప్రదర్శన కూడా చోటు దక్కించుకుంది. జింబాబ్వే బౌలర్లకు ఎక్కడా అవకాశం ఇవ్వకుండా షఫాలీ, మంధాన పరుగుల వరద పారించారు. షఫాలీ వర్మ తన విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రేక్షకులను అలరించింది. బౌలర్ ఎవరన్నది పట్టించుకోకుండా బంతిని బౌండరీ దాటించడమే లక్ష్యంగా ఆడింది. ఏడో ఓవర్‌లో సిక్స్ బాది కేవలం 24 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తి చేసింది. ఆ వెంటనే మరో సిక్స్ కొట్టి జట్టును విజయానికి మరింత చేరువ చేసింది. చివరకు 25 బంతుల్లో 55 పరుగులు చేసిన షఫాలీ.. ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో ఆకట్టుకుంది. బెలవ్డ్ బిజా బౌలింగ్‌లో లాంగ్‌ఆన్‌లో క్యాచ్ ఇవ్వడంతో ఆమె ఇన్నింగ్స్ ముగిసింది. అప్పటికే భారత్ విజయం దాదాపు ఖాయమైంది. షఫాలీ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన అనుష్క శర్మతో




# వారణాసి వాయిదా?

టాలీవుడ్‌లో వరుసగా సినిమాల విడుదల తేదీల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' చిత్రాన్ని వచ్చే ఏడాది దీపావళికి విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న 'ఆదర్శ కుటుంబం' అదిగో ఇదిగో అన్నారే తప్పా.. రిలీజ్ డేట్ ఊసే లేదు. అంటే విడుదల తేదీపై ఇంకా స్పష్టత రాలేదనే తెలుస్తోంది. ఇలా పలు సినిమాల విడుదల తేదీలు మారుతుండటంతో ఇప్పుడు అందరి దృష్టి దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి'పై పడింది. గతంలో 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' చిత్రాల విడుదల తేదీల్లోనూ మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో.. ఇప్పుడు మహేశ్‌బాబు సినిమా విషయంలోనూ అలాంటిదే జరుగుతుందా? అనే చర్చ మొదలైంది. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కీలకం కానున్నాయి. ఇలాంటి సినిమాలకు నిర్మాణానంతర పనులు పూర్తిచేయడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంటుంది. మరోవైపు ఇతర భారీ చిత్రాల విడుదల తేదీల్లోనూ మార్పులు చోటుచేసుకుంటుండటంతో 'వారణాసి' విడుదలపై అభిమానుల్లో చర్చ నడుస్తోంది. అయితే, ఈ సినిమా విడుదల తేదీ మారబోతోందంటూ జరుగుతున్న ప్రచారానికి ఇప్పటివరకు అధికారికంగా స్పష్టత లేదు. చిత్రబృందం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే సినిమా విడుదలవుతుందా? లేక ఏదైనా మార్పు ఉంటుందా? అనేది తెలియాల్సి ఉంది.



# నా ముఖం వాచిపోయిందని..

సినిమా తారలు సైతం తమ రూపం(బాడీ) గురించి ఇతరులు ఏమనుకుంటారోనని భయపడుతుంటారు. తాజాగా హీరోయిన్ నివేదా థామస్ చేసిన ఓ పోస్ట్‌లో ఇదే విషయాన్ని వెల్లడించింది. ఈ ఏడాది మొదట్లోనే దిగిన కొన్ని ఫొటోలను ఇప్పటివరకు సోషల్ మీడియాలో పంచుకోలేకపోయానని ఆమె తెలిపింది. తన ముఖం ఉబ్బినట్లు కనిపిస్తుందేమో.. ఇతరులు ఏమనుకుంటారోననే ఆలోచనలతో వాటిని తన గ్యాలరీలోనే ఉంచేసినట్లు తెలిపింది. 'ఆ రోజు తాను ఎంతో అందంగా కనిపించాను.. ఆ ఫొటోలను చూసిన ప్రతిసారీ అప్పటి జ్ఞాపకాలు, నవ్వులు, ఉదయాన్నే నిద్రలేవడం, కాఫీ కౌంటర్ దగ్గరకు వెళ్లడం, సంతోషంగా గడిపిన క్షణాలు గుర్తుకొచ్చేవి. అయినప్పటికీ నన్ను చూసిన ఇతరులు ఏమంటారో అనే ఆలోచన అప్పటి ఫొటోలను పోస్ట్ చేయకుండా అడ్డుకున్నాయి. ఇన్ని నెలలపాటు వాటిని దాచిపెట్టడం బాధగా ఉంది' అని పేర్కొంది. 'ప్రస్తుతం ప్రతిదీ కృత్రిమంగానే మారుతోంది. నిజమైన మనిషిలా మన భావోద్వేగాలతో సహా సహజంగా ఉండటమే అందమైన విషయం. మనలో కలిగే ఆలోచనలను పట్టించుకోకుండా ఉండడం కాదని.. వాటి అంగీకరిస్తూనే జీవితాన్ని ఆస్వాదించాలి' అని చెప్పింది. స్వేచ్ఛగా ఉండాలని పోస్ట్ ద్వారా సందేశమిచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.



# నాన్-బెయిలబుల్ వారెంట్

ప్రముఖ బాలీవుడ్ నటి రాఖీ సావంత్‌కు ఊహించిన షాక్ తగిలింది. 2010లో చోటుచేసుకున్న లక్ష్మణ్ అహిర్వార్ ఆత్మహత్య కేసులో ఆమెకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో జరుగుతున్న విచారణకు రాఖీ సావంత్ చాలాకాలం నుంచి నోటీసులు తీసుకుంటూ హాజరుకాకపోవడంతో, అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఈ కఠినమైన ఉత్తర్వులను జారీ చేసినట్లుగా డిస్ట్రిక్ట్ గవర్నమెంట్ కౌన్సెల్ మృదుల్ కాంత్ శ్రీవాత్సవ మీడియాకు వెల్లడించారు. కాగా, ఝాన్సీలోని హన్సారీ ప్రేమ్‌నగర్ ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ అహిర్వార్, తన భార్య అనితతో ఏర్పడిన దాంపత్య విభేదాల పరిష్కారం కోసం 2010 అక్టోబర్‌లో ప్రసారమైన రాఖీ కా ఇన్సాఫ్ అనే రియాలిటీ షోలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాఖీ సావంత్ తనపై తీవ్ర స్థాయిలో అభ్యంతరకర, అవమానకర వ్యాఖ్యలు చేశారని, ఆ అవమానాన్ని తట్టుకోలేక లక్ష్మణ్ అహిర్వార్ 2010 నవంబర్ 10న ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. మృతుడు లక్ష్మణ్ ఆత్మహత్య అనంతరం ఆయన తల్లి సావిత్రి స్థానిక ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 'రాఖీ కా ఇన్సాఫ్' షోలో రాఖీ సావంత్ వాడిన భాష, చేసిన అవమానకర వ్యాఖ్యలే తన కొడుకు మరణానికి కారణమని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# కావాలనే ది ప్యారడైజ్‌పై నెగెటివ్ ప్రచారం: తమ్మారెడ్డి



నాని హీరోగా వచ్చిన లేటేస్ట్ మూవీ ది ప్యారడైజ్. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అంతగా మెప్పించలేకపోయింది. ఓ జాతి మనుగడ కోసం చేసే పోరాటం ఆధారంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నప్పటికీ అనుకున్న స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయింది. దీంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఈ మూవీ ఫలితం గురించి ప్రముఖ టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడారు. ది ప్యారడైజ్ మూవీపై నెగెటివ్ ప్రచారం చేయడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. సినిమా రిలీజైన మొదటి రోజు నుంచే ది ప్యారడైజ్‌పై నెగెటివ్ ప్రచారం చేశారని విమర్శించారు. ఈ మూవీ గురించి నెగెటివ్ రాయొద్దని చెప్పినవాళ్లే.. ఆ పని చేశారని తమ్మారెడ్డి ఆరోపించారు. తాజా ఇంటర్వ్యూలో ఆయన ఈ విధంగా స్పందించారు.



# రణబాలి.. తగ్గేదేలే..!

విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటించిన లేటేస్ మూవీ రణబాలి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తొలి రోజు ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ వచ్చింది. విజయ్, రష్మిక యాక్టింగ్, స్టోరీ బాగున్నప్పటికీ.. నిడివి, స్లోనెరేషన్ కొంత ఇబ్బందికరంగా మారాయని పలు వెబ్‌సైట్లు తమ రివ్యూల్లో పేర్కొన్నాయి. ఫలితంగా తొలి రోజు ఈ చిత్రం రూ. 16.15 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. అయితే టాక్ ఎలా ఉన్నప్పటికీ రణబాలికి ఆదరణ కనిపిస్తోంది. ఈ సినిమా టికెట్స్ హాట్ కేకుల్లా బుకింగ్స్ అవుతున్నాయి. ఇదంతా చూస్తుంటే రణబాలి నెమ్మదిగా పుంజుకుంటున్నట్లు అర్థమవుతోంది. ఈ సినిమాకు బుక్‌మైషోలోనే మొత్తం 750కె టికెట్స్ సేల్ అయ్యాయి. దీంతో మొదటి వారంలోనే ఈ సంఖ్య 1 మిలియన్ దాటుతుందని నిర్మాతలు భావిస్తున్నారు. కాగా.. ఈ చిత్రంలో ది మమ్మీ ఫేమ్ ఆర్నాల్డ్ వోస్లూ విలన్ రోల్ పోషించారు. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, లాల్, వినోద్ సాగర్, మధు నందన్, కిషోర్ కుమార్ కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నిర్మించారు.



# బాల్యమే వాస్తవాన్ని నేర్పిస్తాయి

బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ సన్నీలియోన్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. విభిన్నమైన పాత్రలు చేస్తూ దూసుకెళ్తున్న ఈ భామ.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఎమోషనల్ కామెంట్స్ చేశారు. తన కెరీర్ తొలినాళ్ల కష్టాలు, చిన్ననాటి ఆర్థిక సమస్యల గురించి మాట్లాడుతూ.. జీవితంలో సక్సెస్ సాధించడానికి ఎలాంటి షార్ట్‌కట్‌లు ఉండవని, కేవలం కష్టపడటం వల్ల మాత్రమే అనుకున్నది సాధించగలమని ఆమె స్పష్టం చేశారు. చిన్న వయసులోనే తాను ఎదుర్కొన్న అనుభవాలే తనకు ఈ వాస్తవాన్ని నేర్పించాయని తెలిపారు. చిన్నతనంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నానని, సమాజంలో రకరకాల విమర్శలను భరించానని సన్నీలియోన్ గుర్తుచేసుకున్నారు. కేవలం 7, 8 ఏళ్ల వయసులోనే తాను డబ్బు సంపాదించడం కోసం చిన్నచిన్న పనులు చేయడం మొదలుపెట్టినట్లు చెప్పారు. ఇంటింటికీ వెళ్లి వస్తువులు అమ్మడం, మంచును శుభ్రం చేయడం, పలు స్టాళ్లు పెట్టడం లాంటి ఎన్నో పనులు చేశానని తెలిపారు. అంత చిన్న వయసులో కష్టపడినా పెద్దగా డబ్బులు వచ్చేవి కాదని, కేవలం ఒక చాక్లెట్ లేదా క్యాండీ కొనుక్కునేంత మాత్రమే దొరికేవని ఆమె చెప్పారు. అయినప్పటికీ, కష్టపడి పనిచేస్తేనే ఫలితం ఉంటుందనే నమ్మకం అప్పుడే తనలో బలపడిందని అన్నారు. జీవితంలో గడ్డు పరిస్థితులు ఎదురైనప్పుడు గతంలో ఎన్నడూ ఊహించని కొన్ని కఠిన నిర్ణయాలు కూడా తీసుకోవాల్సి వచ్చిందని ఆమె ఎమోషనల్ అయ్యారు.

Printed, Published, Owned by Md Nazeer Ahmed, Published from 5-8-124/231, Narayana Reddy colony, Sangareddy, Telangana 502001 Printed At Saketh Printers SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001,RNI NO TGTEL26/A6780